పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## శిథిల వ్యవస్థకు చేరుకున్న చిన్న గంగవరం ఎంపీపీ పాఠశాల

### భయం దోళనలో విద్యార్థుల చదువులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 19**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీలోని చిన్న గంగవరం గ్రామంలో ఎంపీపీ పాఠశాల బిల్డింగ్ శిథిలా వ్యవస్థకు చేరుకుంది.వర్షం పడితే పై కప్పు కారిపోతుంది. ఏ సమయంలో ఏం జరుగుతుందో అన్న భయందోళనలో పిల్లలు బిక్కుబిక్కుమంటూ చదువులు చాగిస్తున్నారు.సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే నూతన భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోగస్ సదరం సర్టిఫికెట్లపై విచారణ చెయ్యాలి

**– కొణతాల వెంకటరావు**

**అనకాపల్లి (పెన్ పవర్) ఆగస్టు 19**




గత వైసిపి ప్రభుత్వ హయాంలో దివ్యాంగ పెన్షన్ లో బోగస్ సదరం ధ్రువీకరణలతో నాటి వైసిపి నేతల సిఫార్సులతో సచివాలయ సిబ్బంది ఎడా పెడ పింఛన్లు మంజూరు చేసి దొంగ సర్టిఫికెట్లతో ఐదు సంవత్సరాలు పెన్షన్లు పొందారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు తెలియజేశారు. వైకాపా చెందిన కొంతమంది సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు కూడా పెన్షన్లు పొందుతున్నారని, దీనివల్ల అర్హులైన దివ్యాంగులు ఎంతోమంది పింఛన్లు అందక అల్లాడుతున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. 2022 డిసెంబర్లోఈ పెన్షన్లపై ఈ సర్వే చేసిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సర్ఫ్) అధికారులు అనర్హులు భారీగా ఉన్నట్లు తేల్చి ప్రభుత్వానికి నివేదించారని, వైసిపి ప్రభుత్వంఆ నివేదికను తొక్కు పెట్టిందని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని సదరు నివేదికను పరిశీలించి విచారణ చేసి అనర్హులుగా ప్రకటించాలని వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లాలో సచివాలయుల వారీగా మొత్తం పింఛన్దారులను ఇంటింటికి వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫై చేసి సెప్టెంబర్ నెల పింఛన్లను ఇవ్వాలని, అదే సమయంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో దివ్యాంగులకు కక్ష సాధింపుతో రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని, గతంలో దరఖాస్తు చేసిన దివ్యాంగ పెన్షన్లు అప్లికేషన్లు పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంకటరావు కోరారు. అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్య నారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ల అర్హతకు సదరం ధ్రువీకరణ పత్రం ప్రామాణికం కావడం వల్ల చాలా చోట్ల అవకతవకలకు పాల్పడ్డారని, వైద్య అధికారుల సైతం వేలాది రూపాయలు తీసుకొని ధ్రువీకర పత్రం ఇచ్చేసారని,దీనిలో మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువైం దని, దీన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం ఉందని, అనార్హులు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని తక్షణం తొలగించి నిజమైన అర్హులకు ఏ రాజకీయ ఏ రాజకీయ పార్టీ అయినప్పటికీ ఇవ్వవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని వెంకటరావు సత్యనారాయణ రవీంద్ర అన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి... ప్రత్యేక కృషి...!

### కంతారం సర్పంచ్ కన్నాయమ్మ వైద్యాధికారి భాగ్యలక్ష్మి

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు19:**



ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా మౌలిక వసతుల కల్పనకు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని కంతారం సర్పంచ్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర చైర్మన్ జంపా కన్నాయమ్మ, వైద్యాధికారిణి భాగ్యలక్ష్మి సంయుక్తంగా సమాలోచన చేశారు. సోమ వారం పిహెచ్ సి లో ప్రత్యేకంగా సమావేశమైన వారు – ఆసుపత్రిలో పరిశుభ్రతకు, తాగునీటి కల్పనకు, విద్యుత్ సౌకర్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని, ఆసుపత్రి అభివృద్ధి కొరకు విడుదలైన నిధులను వెచ్చించాలని నిర్ణయించారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. కాగా గ్రామంలో శానిటేషన్ పై, అలాగే ప్రబలుతున్న వ్యాధులు జ్వరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని దీనికై ఇంటింటి ప్రోగ్రాం నిర్వహించాలని నిర్ణయించారు. కాగా వైద్యాధికారిని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ... జ్వర బాధి తులు పూర్తి కోర్సు తీసుకోవాలని, అప్పుడే జ్వరం తగ్గుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ నేతల రమణ, స్థానిక వైసిపినేత రమణ, ఉప సర్పంచ్ కాళ్ల వనం బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిరిగూడ గెడ్డలో ద్విచక్ర వాహనాన్ని కావడిలో

# దాటించిన గిరిజనులు

ప్రమాదకర స్థాయిలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికి వాగు దాటుతున్న గిరిజనులు

బిరిగూడ, ముంతగుమ్మి, లక్ష్మీపురం వంతెనాల నిర్మాణం వెంటనే చేపట్టాలి

–లక్ష్మీపురం, బుంగపుట్టు పంచాయతి సరిహద్దు గ్రామ ప్రజల డిమాండ్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19**

ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయతీ బిరిగూడ వద్ద సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఉధృతంగా వాగు పొంగి ప్రవహిస్తుండడంతో బుంగపుట్టు పంచాయతీ నుండి ముంచంగిపుట్టు మండల కేంద్రానికి వచ్చే గిరిజనులు బిరిగూడ గెడ్డలో దాటడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ ప్రాంతము నుండి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి కావటంతో తప్పని పరిస్థితుల్లో ఈ మార్గల గుండా ప్రయాణించవలసి వస్తుంది. వాహన చోదకులు స్థానికులా సహాయంతో ద్విచక్ర వాహనాన్ని కావడి చేసుకుని మోసుకొని గెడ్డ దాటిన పరిస్థితి సోమవారం నెలకొంది. మారుమూల బుంగపుట్టు పంచాయతీ కేంద్రం నుండి మండల కేంద్రానికి నిత్యవసర సరుకులుకు, సొంత పనుల కొరకు వచ్చేందుకు గిరిజనులు అరచేతులలో ప్రాణం పెట్టుకుని గెడ్డ దాటుతున్నామని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77ఏళ్ళు గడిచిన మారుమూల ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని, వంతెనాలు, రహదారులు, సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ఇవే కాకుండా త్రాగునీరు, పాఠశాల భవనాలు లేక మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల జీవనం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఇప్పటికైనా మండలంలో మారుమూల పంచాయతీలైన లక్ష్మీపురం, బుంగాపుట్టు, రంగబయలు, వనుగుమ్మ, భూసిపుట్టు, బాబుసాల పంచాయితీలో రహదారులు, వంతెనలు, కల్వర్టులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేశారు.



### ఫుడ్ పాయిజనింగ్‌తో 59 మంది

# విద్యార్థులు ఆసుపత్రి పాలు

– వారంతా క్షేమం –మొత్తం 93 మంది విద్యార్థులలో అందరితో మాట్లాడిన జిల్లా అధికారులు

ఇంటికి వెళ్ళిపోయిన ముగ్గురు విద్యార్థులు మృతి

మృతి చెందిన విద్యార్థుల కుటుంబీకులకు రూ.పది లక్షలు చొప్పున ఎక్స్–గ్రేషియో ప్రకటించిన ముఖ్యమంత్రి

ఉన్నత స్థాయి కమిటీ తో విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి –జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 19**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఒక చర్చ్ ఫాథర్ ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఏర్పాటు చేసిన విందు భోజనం తిని 95 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా 59 మంది విద్యార్థులు వివిధ ఆసుపత్రులలో జాయిన్ అయ్యారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు.వారి అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.పాడేరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది మంది భాదిత విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వెళ్ళకుండా ఇంటికి వెళ్ళిపోయిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందారని, 14 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం కేజిహెచ్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు.మృతుల కుటుంబీకులకు, వారసులకు ఒక్కొక్కరికీ రూ.పది లక్షలు చొప్పున రూ.30 లక్షలు ఎక్స్–గ్రేషియోను ముఖ్యమంత్రి ప్రకటించారని, ఉన్నత స్థాయి కమిటీ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారని కలెక్టర్ వివరించారు.వారిలో చింతపల్లి మండలం బలబద్రం గ్రామానికి చెందిన కొర్ర శ్రద్ధ (7), నిమ్మలపాలెం గ్రామానికి చెందిన తంబెలి ఝాషువ (7), కొయ్యూరుమండలం రెల్లల పాలెం కు చెందిన గెమ్మెలి నిత్య (భవాని) (8) మృతి చెందారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 93 మంది విద్యార్థులలో ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యులతో జిల్లా అధికారులు మాట్లాడారని కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించి జిల్లా స్థాయి అధికారులను, పోలీసు, విద్యా వైద్య శాఖల అధికారులను అప్రమత్తం చేసి వెంటనే అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇప్పటికే ఫాథర్ అరుణ్ కుమార్ పై కేసులు బుక్ చేయడం జరిగిందని, భాద్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు.విద్యా శాఖ,ఇతర అధికారుల అనుమతి లేకుండా ఆశ్రమం నిర్వహిస్తున్న ట్రస్ట్ పై పూర్తి స్థాయి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి సందర్శనలో జిల్లా ఎస్పి అమిత్ బర్దార్, ఎఎస్పి ధీరజ్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. విశ్వామిత్ర పాల్గొన్నారు.

# కల్తీ ఆహారంతో ముగ్గురు గిరిజన విద్యార్థుల మృతి

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు

### బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్





**చింతపల్లి ఆగస్టు 19 : పెన్ పవర్**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాసపట్నం గ్రామంలో ఓ మత సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న వసతి గృహంలో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ముగ్గురు గిరిజన విద్యార్థులు కల్తీ ఆహారం తిని ఫుడ్ పాయిజనింగ్ అవ్వడంతో మృతి చెందిన విషయంపై గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి స్పందిస్తూ అస్వస్థతకు గురైన మిగిలినవాళ్లకి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కైలాస పట్టణంలోని ఒక మత సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్లో ఉంటూ 86 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో చదువుకుంటున్నారని, వసతి గృహంలో కల్తీ ఆహారం తిని ముగ్గురు గిరిజన విద్యార్థులు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. వీరిలో ఇద్దరు ఆడపిల్లలు ఒక బాలుడు ఉన్నాడన్నారు. చింతపల్లి మండలంలోని కిటుముల పంచాయతీ నిమ్మలపాలెం గ్రామానికి చెందిన తాబేలు జాషువా, అదే పంచాయతీ జంగం చెట్టు గ్రామానికి చెందిన కోర్ర సద్దు అలాగే కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీలోని రెల్లల పాలెం గ్రామానికి చెందిన గెమ్మెలి భవాని లు మృతిచెందడం బాధాకరమని, ఈ హాస్టల్లో మొత్తం 86 మంది ఉంటున్నారని, వీరిలో 27 మంది విసాహారం తిని అస్వస్థతకు గురయ్యారని, వీరిలో విషమ పరిస్థితిలో ఉన్న ఐదుగురిని సోమవారం ఉదయం విశాఖ కేజీహెచ్కి తరలించారని, వారందరికీ మెరుగైన వైద్యం అందించాలని, ఎవరైతే గిరిజన విద్యార్థులు మరణించారో ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.









**అనకాపల్లి(పెన్ పవర్), ఆగష్టు 19**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలని సూచించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వారి అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 143 విజ్ఞప్తులు అందాయి. వాటిలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి సంబంధించి 24 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 5, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 5, మండల రెవెన్యూ అధికారి నక్కపల్లి కార్యాలయానికి సంబంధించి 10, మండల రెవెన్యూ అధికారి పరవాడ కు 6 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 93 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామామణి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్ల సురేంద్రకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన బ్రహ్మకుమారీస్



**అనకాపల్లి (పెన్ పవర్ )ఆగష్టు 19**

పట్టణ; తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వినర్ మల్ల సురేంద్ర; స్వగృహంలో రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా బ్రహ్మకుమారిస్; సురేంద్రకి సోమవారం రాఖి కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.; ఈ సందర్భంగా బ్రహ్మకుమారి సత్య; మాట్లాడుతూ నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సేవలో తరించాలని, ఉన్నత స్థానంలో ఉండాలని, బాబా ఆశీస్సులు ఎప్పుడు సురేంద్ర కు ఉంటాయని ఆశీస్సులు అందించారు. సురేంద్ర మాట్లాడుతూ; ప్రతి సంవత్సరం రక్షాబంధన్ రోజున బ్రహ్మకుమారిస్ వచ్చి రాఖీ కట్టడం చాలా ఆనందం కలిగిస్తుందని తెలుపుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీఓకు ఘనంగా సన్మానం...

**నాతవరం పెన్ పవర్(ఆగష్టు 19)**

నాతవరం మండల ఎంపీడీవో జె.రాంబాబు బదిలీ కావడంతో ఆయనను మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానం చేసి సత్కరించారు.ఈయన సార్వత్రిక ఎన్నికల బదిలీలలో నాతవరం మండలం రావడం జరిగింది.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించార.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,నూతన ఎంపీడీవో ఎన్.హనుమంతరావు,ఈఓపిఆర్డివి మూర్తి,ఏ.వో పార్థసారథి హౌసింగ్ ఏ.ఈ జోగారావు పి ఆర్ ఏ ఈ కామేశ్వరమ్మ ,ఎంఈఓ కే వరహాలు బాబు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని సన్మానించారు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి మహాభిషేకం






**గాజువాక: పెన్ పవర్, ఆగస్ట్ 19**

జీవీఎంసీ పరిధి 65 అవార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, సంతోషి కుమారి దంపతుల నేతృత్వంలో శ్రీవారి జన్మదినం శ్రవణీ నక్షత్రం శ్రావణమాసం సందర్భంగా మహాభిషేకం నిర్వహించారు. భక్తులు ఆలయ తిరువీధి ప్రదర్శన జరిపించి మహాభిషేకం అంగరంగా వైభవంగా వేద పండితుల నిర్వహణలో జరిపించారు.ఆలయ సేవకుల ఆర్థిక సహాయంతో అన్న సమారాధనను జరిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టనీ అప్పల రెడ్డి,దాడి వేణుగోపాలరావు, పి. శ్రీనివాస రావు, మద్ద అమ్మారు,పెంటకోట రాజు, పందురి సత్యవతి, ఉషారాణి, హిమజ, భవాని, బొబ్బిలి స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కృష్ణవేణి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, మురళీ రెడ్డి, తదితరులు నగర్ జై శ్రీయ జయశ్రీ లక్ష్మీనరసింహ కోలాటం సంఘం వారిచే కోలాటం నిర్వహించారు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ విజేత వాసుపల్లి ఠాగూర్‌ని సత్కరించిన ఎమ్మెల్యే కొణతాల







**అనకాపల్లి (పెన్ పవర్) ఆగష్టు 19**

హైదరాబాద్ సిటీ సంసాబాద్లో ఇటీవల జరిగిన ఇండియా ఐసీయెన్ కంప్లీట్ నాచురల్ వారు నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో జూనియర్ కేటగిరీలో అనకాపల్లి ఏఎంసీ కాలనీకి చెందిన వాసుపల్లి ఠాగూర్ మొదటి బహుమతిగా బంగారు పతకం సాధించారు. ఈ మేరకు బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర సమక్షంలో సోమ వారం జనసేన పార్టీకి చెందిన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఠాగూర్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం కొణతాల మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్స్లో ముందు ముందు ఎన్నో విజయాలు సాధించి అనకాపల్లికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కర్రి బాబి, ఎస్. భానుచందర్ (అభి), షేక్ రియాజ్, కోచ్ ఉప్పులి శివసాయి, రంజిత్, వాసుపల్లి తేజ, గోపి, రసూల్, ప్రసాద్, విజయ్, పుష్పరాజ్, ఏఎంసి కాలనీ కుర్రోళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్



**లంకెలపాలెం (పెన్ పవర్) ఆగష్టు 19**

సీజనల్ వ్యాధుల పట్ల వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డెంగ్యూ, మలేరియా, చుకునుగుణ్య వ్యాధులు నివారణ చర్యలు లో భాగంగా సోమవారం జోన్ 6 లో 79వార్డ్ పాత అగనంపూడి లో ఉన్న కోనేరు వాటర్ బాడీ లో డ్రోన్ తో దోమ యొక్క లార్వా నిర్మూలన కై యాంటీ లార్వా డ్రోన్ స్ప్రయింగ్ పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలోశానిటేషన్, మలేరియా స్టాఫ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో.. ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 19**

పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, కొత్తపాలెం డి.కె. ఫౌండేషషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ స్వగృహంలో రాఖీ పౌర్ణమి పండుగ ఘనంగా జరిగింది. ఎంతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. జీవీఎంసీ 89వ వార్డులో ఉన్నా అనేక మంది మహిళలు దొడ్డి కిరణ్ కు రాఖీలు కట్టి, తిలకం దిద్ది, హారతులిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దొడ్డి కిరణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరితో పాటు, ముఖ్యంగా సోదరిమణులు సుఖ, సంతోషాలతో తులతూగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యంగా హిందూ దేశంలో హిందూత్వ సాంప్రదాయాలతో పాటు అన్నా చెల్లెళ్ళ అనుబందాన్ని రాఖీ పౌర్ణమి తెలియజేస్తుందని తెలిపారు. నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష అంటూ అందరు ఒకరికి ఒకరు అనుబంధాలు పెంపొందించుకోవాలని దొడ్డి కిరణ్ తెలిపారు. రాఖీ కట్టి స్వీట్లు తినిపించిన అక్క చెల్లెమ్మలకు దొడ్డి కిరణ్ లక్ష్మి దంపతులు చేతులు మీదగా చీరలు పెట్టి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా మహిళలు దొడ్డికిరణ్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరాహార దీక్షలో 74వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి







**గాజువాక : పెన్ పవర్, ఆగస్ట్ 19**

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో భాగంగా1284 వ రోజు నిరాహార దీక్ష శిబిరం విశాఖ ఉక్కు శ్రామిక సంఘం ఆధ్వర్యంలో బొడ్డు పైడి రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిప్పల వంశి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేటికీ నిరాహార దీక్ష మొదలుపెట్టి 1284 రోజులు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని ,విశాఖ ఉక్కు 16 వేల జనాభా కర్మాగారంలో పనిచేస్తున్నారు విశాఖ ఉక్కు ని ప్రైవేట్ పరం చేయడం అనేది చాలా అన్యాయం అన్నారు. విశాఖ ఉక్కు లాభాల్లో ఉండగా ప్రైవేటు చేద్దాం అని ఆలోచన తప్పుడు ఆలోచన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విశాఖ ఉక్కును ఇప్పుడైతే ఎలాగా కొనసాగుతుందో యథా విధంగా కొనసాగేటట్టు చూడాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించు కుంటున్నాం అని అన్నారు .పోరాట కమిటీ నాయకులు , వివిధ కార్మిక సంఘాల నాయకులు స్థానిక కార్పొరేటర్లు ఉక్కు కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆదినారాయణ. మంత్రి రాజశేఖర్. రామారావు. 66 వార్డు కార్పొరేటర్ ఇమ్రాన్ మరియు టి యన్ టి యు సి నాయకులు కరణం సత్యారావు. రెడ్డి. వర్షాల శ్రీను. బొడ్డు రమణ. బొడ్డు రాజేష్ . పి రమణమ్మ.సత్యవతి ,కార్మికులు పోరాటం కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వ్యాపార,వాణిజ్య రంగాల్లో గాజువాక అభివృద్ధి:ఎమ్మెల్యే పల్లా




**గాజువాక: పెన్ పవర్, ఆగస్ట్ 19**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక ను వ్యాపార,వాణిజ్య హబ్ గా తీర్చిదిద్దుతానని తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా,లీగల్ అడ్వైజర్ ఎం కె శ్రీనివాసరావులకు సోమవారం అభినందన సత్కార సభ నిర్వహించారు.సంఘం అధ్యక్షుడు కొల్లా నరసింహ జగన్నాథ గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖ నగరంలో గాజువాక ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతోంది అన్నారు. ఇందుకు ఇక్కడ చుట్టూ పరిశ్రమలు,వ్యాపార,వాణిజ్య రంగాలు ఉండటమే కారణమని అన్నారు.ఈ సందర్భంగా సంఘం తరపున ఎమ్మెల్యేకు మెమోరాండం అందజేశారు.గాజువాకలో హోల్ సేల్ వ్యాపారుల కోసం మార్కెట్ యార్డ్ ని ఏర్పాటు చేయాలని,ఇతర జిల్లాల్లో ఉన్నట్టుగా ఇక్కడ కూడా ఒకేచోట వ్యాపార సంస్థలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు,పల్లా శ్రీనివాస్,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,సంఘం ప్రతినిధులు పిపిఎస్ నాగేశ్వరరావు,ప్రముదుల విష్వేశ్వరరావు, తేలుగుంట్ల నాగప్రకాష్ రావు,నంబూరి జగన్నాథరావు,వూడా రాజా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనువాసరావు గారికి అభినందనలు తెలిపిన ఉక్కు యువకార్మికులు



**గాజువాక: పెన్ పవర్ , ఆగస్ట్ 19**

స్టీల్ ప్లాంట్ యువ కార్మికులు గాజువాక శాసనసభ్యుడు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ని కలిసి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న గర్భం సరిపల్లి మైన్స్ ను రెన్యువల్ 2032 వరకు పొడిగించి నందుకు ఉక్కు కార్మికుల తరపున మరియు ఉక్కు నిర్వాసితులు తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా పల్లా శ్రీనువాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న మైన్స్ ను మరియు ఉక్కు కట్టవలసిన విద్యుత్ బకాయిలకు కొంతసమయం ఇచ్చి ప్రతినెల ఒకటో తారీఖు న జీతాలు ఇవ్వటానికి కృషి చేస్తానని అన్నారు. యువకార్మికులుకొన్ని విషయాలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ఆర్ ఐ ఎన్ ఎల్ ను సెయిల్ లో రీమేర్జ్ చేయాలి అని ఓ యమ్ డి సి గనులు లొ అతిపెద్ద గని బేల్కొండి ఇనుము మరియు మ్యాంగనీస్ ఖనిజ సంపదలు ఉన్న గనులు ఇప్పించాలుఅని బార్బిల్ మంజిల్ జిల్లా ఒడిస్సా లోసుమారు దీని విస్తీర్ణం 1276 హెక్టర్స్ స్టీల్ ప్లాంట్ కు తక్షణ సహాయం చేయాలని కోరారు ఈ విషయం పల్లా శ్రీనువాసరావు సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాలన్నిటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు నమ్మి సింహాద్రి అట్టా అప్పారావు ధర్మాల కనక రెడ్డి ఉరిటి అప్పలరాజు ఇందల శివ జగదీష్ కోన సోమినాయుడు దుష్యంత్ పెద్దాడ సోమినాయుడు ఈగల శ్రీను కొండబాబు నిర్వాసితుల నాయకులు పితాని భాస్కర్ డివి నరసింగ్ పల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించండి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్**



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 19**


కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ ఆదేశించారు. శనివారం రాత్రి కోటవురట్ల మండలం కైలాస పట్టణం అనాధాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.చిన్నారులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాడేరు డిఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా, కొయ్యూరుఏటిడబ్ల్యుఓ క్రాంతి కుమార్, ఎంపీడీవో లాలం సీతయ్య, పి.హెచ్.సి వైద్యాధికారులు లలిత, దుర్గాప్రసాద్ , వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన ప్రమాదం.. ఉపాధ్యాయునికి తీవ్ర గాయాలు.

**గేదెలు రావడంతో అదుపుతప్పిన స్కూటీ**

**చింతపల్లి ఆగస్టు 19 పెన్ పవర్**

ద్విచక్ర వాహన ప్రమాదంలో ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని కొత్తపాలెం పంచాయతీ లో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన వివరాల ప్రకారం కొత్తపాలెం పంచాయతీలోని జున్నుల మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న జుర్ర బెన్నా స్వామి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వస్తున్న క్రమంలో బోంగూడ గ్రామ సమీపంలో గేదెను తప్పించబోయే క్రమంలో ద్విచక్ర వాహనం (స్కూటీ) అదుపుతప్పడంతో ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయుడు బెన్నస్వామి తీవ్రంగా గాయపడ్డాడన్నారు. ముఖము, కన్ను, కాలుకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. స్థానికులు, సహచార ఉపాధ్యాయులకు సమాచారం చేరవేయడంతో ఉపాధ్యాయులు సంఘటన స్థలం నుంచి హుటాహుటీన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి సాయి కృష్ణ ప్రథమ చికిత్స అందించారు. గుండె వద్ద బలమైన గాయం తగలడం వలన ఎక్స్ రే, తీయించి చికిత్స చేయడంతో పాటు, మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు సర్టిఫికెట్స్ రావడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.**







**అనకాపల్లి,(పెన్ పవర్) ఆగష్టు 19**

జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖకు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు (ఎన్క్యూఏఎస్) లకు సంబంధించిన సర్టిఫికెట్స్ ను జిల్లా ఆసుపత్రి మూడు (3) సాధించడం అభినందించదగిన విషయమని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అధికారులకు డాక్టర్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.జిల్లా ఆసుపత్రికి -3, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు-16, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు-2, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు-7 సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రదానం చేసి వైద్య అధికారులకు, ఎంఎల్ హెచ్పి లు కు డాక్టర్లకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా"బాలాజీ , జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాసరావు, డిపిఎమ్ఓ, యెన్ హెచ్ఎం, డిఐఓ,ఇతర వైద్య శాఖ అధికార్లు , మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 65 వార్డ్ ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వార్డు కార్పొరేటర్

**గాజువాక పెన్ పవర్ , ఆగస్ట్ 19**

గ్రేటర్ విశాఖ,65 వ వార్డు,కెఎల్ రావు నగర్ సమీపం,టిడ్కో ఇళ్ల దగ్గర సర్వే నంబర్ 64 లోని 17,18 సబ్ డివిజన్ ల పరిధిలో గత కొంతకాలంగా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు కోరారు.ఈ మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఇక్కడి స్థలంలో షెడ్డులు నిర్మించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని.గతంలో దీనిపై ఆర్డీవో మరియు ఇతర అధికారులకు ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజా అవసరాల కోసం ఉంచిన స్థలంలో నిర్మాణాలను చేయరాదని సూచించినా సదరు వ్యక్తులు వినకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని.ఇక్కడి ఆక్రమణలపై లోతుగా విచారణ జరిపి బాధ్యులపై ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేసి భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేసారు.ఈ ప్రాంతంలో జరుగుతున్న ఆక్రమణ అంశాన్ని స్థానిక శాసన సభ్యుడు,టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని.ఇక్కడ ఎంత స్థలం ఉంది..ఎవరు ఆక్రమణలకు పాల్పడుతున్నారు..దీని వెనక ఉన్నది ఎవరు అన్నదానిపై లోతైన విచారణ జరిపించవలసిందిగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా



ఇక్కడి కెఎల్ రావు నగర్, రజక వీధి సమీపంలో గతంలో ధోభీఖానా ఇతర అవసరాల కోసం ఉంచిన స్థలంలో కొందరు దళారులు ప్రవేశించి ఆక్రమణలకు,విక్రయాలకు పాల్పడుతూ షెడ్డులు నిర్మిస్తున్నారని. దీనిపైనా సమగ్ర విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.కలెక్టర్ ని కలిసిన వారిలో వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు తదితరులు ఉన్నారు.

## జోన్ 8 పబ్లిక్ గ్రీవెన్స్‌కి 9 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, ఆగస్టు 19**

జోన్ 8 ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్కు) 9 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలతో పరిష్కరిస్తామని ఈఈ రత్నాకర్ తెలిపారు. గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 3, ఈఈకి 1, ఏ ఎమ్ హెచ్ ఓ కి 2, ఏ డి హెచ్ కి 2, ఏఈ ఎలక్ట్రికల్ 1, జోన్ ఈఈకి 1 వచ్చాయి. జెడ్సి ఫిర్యదులు జడ్సీ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ కృష్ణంరాజు, టౌన్ ప్లానింగ్ ఏసిపి రఘునాధరావు, జీవీఎంసీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న "చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల"

**కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి**





**చింతపల్లి ఆగష్టు 19 పెన్ పవర్ :-**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను కళాశాలలో ప్రధానాచార్యురాలిగా బాధ్యతలు చేపట్టే సమయానికి కళాశాలలో అనేక సమస్యలు రాజ్యమేలుతుం దేవన్నారు. ఆ సమస్యలను అధిగమించి కళాశాలకు మంచి రూపు తీసుకురావడం కోసం పరితపిస్తున్నానన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులలో నిగూఢంగా ఉన్న ప్రతిభను గుర్తించడం జరిగిందన్నారు. వాళ్లలో అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలుగులోకి తెచ్చి వాళ్లను ప్రోత్సహించడమే తన కర్తవ్యంగా భావించానన్నారు. వాళ్లను విద్యలోనే గాక, వారికి ప్రతిభ ఉన్న రంగాలలో ప్రోత్సహించడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులు మెరికల్లా తయారయ్యేందుకు తన వంతు కృషి చేయాలని సంకల్పించానన్నారు. అందులో భాగంగా క్రీడలు, సాంస్కృతిక, ఇతర రంగాలలో విద్యార్థుల పర్సనాలిటి డెవలప్ మెంట్ చేయాలన్నదే తన ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థులను ఫిజికల్ గా, మెంటల్ గా, సోషల్ గా, ఎమోషనల్ గా, ఇంటలెక్చువల్ గా అన్ని విషయాలలో అభివృద్ధి పరచి వారిని సంపూర్ణ మూర్తిమత్వం గల వారిగా బయటకు వెళ్లాలన్నదే నా ఆకాంక్ష అన్నారు. కళాశాలకు ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడం వలన విద్యార్థులలో ఆ దుష్ప్రభావం పడుతుండేదన్నారు. అదే క్రమంలో కళాశాలకు సమీపంలో చెత్త నుండి సంపద కేంద్రం, కబేలా తదితరాలు ఉండడం వలన దోమల వృద్ధి తద్వారా వ్యాధుల వ్యాప్తి కి కారణం అయ్యేవన్నారు. వీటిని గుర్తించిన తాను తోటి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సహకారంతో కళాశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టానన్నారు. ఇందులో భాగంగా కళాశాల స్థల రక్షణకు తాత్కాలిక కంచె నిర్మించడంతోపాటు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల వాహనాలను నిలిపి ఉంచేందుకు షెడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో ఒకవైపు పూల మొక్కలు, మరోవైపు మెడికల్ ప్లాంటేషన్ అభివృద్ధి చేయాలని సంకల్పించామన్నారు. దీనిలో భాగంగా కళాశాల భవనాల రూపురేఖలను కూడా మార్చడం జరిగిందని, కళాశాలలో సకల సౌకర్యాలు ఉండడం వలన విద్యార్థులలోనూ విద్యపై ఆసక్తి పెరుగుతుందని ఆలోచన చేయడం వలన ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేసేందుకు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాత్రికేయులు, స్థానికుల సహకారం సంపూర్ణంగా ఉంటుందని తాను భావిస్తున్నానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాఖీపౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్న ముంచంగిపుట్టు మండల వాసులు

**సహోదర, సహోదరీ ప్రేమానురాగాల నిదర్శనం రాఖీ పండగ.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19.**

రాఖీ పౌర్ణమి పండుగను ముంచంగిపుట్టు మండల వాసులు ఘనంగా జరుపుకున్నారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని ప్రజలు మాత్రమే రాఖీ పండుగ జరుపుకునేవారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరు రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్న, పెద్దలు తేడాలేకుండా అందరూ రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. సోదరుడి చేతికి రాఖీని కట్టిన చెల్లి... అన్నకి ఎప్పుడు రక్షగా, అండగా ఉంటానని సంకేతానిస్తుంది. సోదరి కట్టిన రాఖిని స్వీకరించిన సహోదరుడు తన సహోదరికి రక్షగా ఉంటానని రాఖీ ద్వారా తెలియజేస్తారని కథనం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రాఖీ పౌర్ణమి సందర్భంగా అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల వాసులు





రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తమ సోదరులకు సోదరిలు చేతికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. గ్రామ సమీప దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోదరులు తమ సోదరీమణులకు వారికి తోచిన రీతిలో బహుమతులు అందజేశారు. కొన్ని గ్రామాల్లో ఇంటిల్లిపాది కలిసి ప్రత్యేక వంటలు చేసి భోజనలు ఏర్పాటు చేసి ప్రేమానురాగాలతో రాఖీ పౌర్ణమి పండుగను ఎంతో సందడిగా జరుపుకున్నారు. మండలానికి చెందిన ఓ రాజకీయ నాయకుడు మాట్లాడుతూ తమ సోదరి రాఖీ కట్టడంతో ఆనందంతో ఉప్పొంగిపోయానని, తన సహోదరి చూపిన ప్రేమకు వెలకట్టలేన్నన్నాడు. మానవ బంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రత్యేక విశిష్టత గలదని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనా రాఖీ పౌర్ణమిను మండలవాసులు ఘనంగా జరుపుకున్నారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 19**

పెదగాడి సర్పంచ్ కేసుబోయిన త్రినాథ్ ను పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ పరామర్శించారు. పెందుర్తి మండలం పెదగాడి గ్రామ సర్పంచ్ వారి స్వగృహం నందు కేసుబోయిన త్రినాథ్ ను కంటి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకోవడంతో పార్టీ ముఖ్య నాయకులతో కలసి పరామర్శించి, ఆరోగ్య మరియు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## అల్లూరి జిల్లా జాప్ అడహాక్ కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షునిగా పనసల చిట్టిబాబు**



**చింతపల్లి ఆగస్టు 19 పెన్ పవర్**

అల్లూరి జిల్లా జాప్ అడ్ హక్ కమిటీ ఎన్నిక సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత్రికేయుడు పనసల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాప్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్.యు.జె.ఐ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా సంస్థ కు అనుబంధంగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జె ఏ ఏ) అల్లూరి జిల్లా జాప్ యూనియన్ ఎన్నిక ను జాప్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే.వి.ఆర్ గోపాల్ వర్మ, అనకాపల్లి అధ్యక్షులు దాడి వెంకటరావు, నర్సీపట్నం ఇంచార్జ్ వీరబాబు లు హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా జాప్ యూనియన్ కమిటీ ఏర్పాటు కావడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అధ్యక్షులుగా పనసల చిట్టిబాబు, జిల్లా కార్యదర్శిగా సాగిన లక్ష్మణరావు, కోశాధికారి కదుళ్ళ శ్రీనువాసరావు, జిల్లా ఉపాధ్యక్షునిగా గబులంగి హనుమంతరావు, చింతపల్లి, జి.కె.వీధి , కొయ్యూరు మండలాలకు చెందిన పలువురిని సభ్యులుగా నియమించుకున్నట్లు చిట్టిబాబు తెలిపారు.

# విద్యార్థుల మరణాలు తీవ్ర దిగ్భ్రాంతిని

# పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు






**చింతపల్లి ఆగస్టు 19 పెన్ పవర్**

అనకాపల్లి జిల్లా కైలాసపట్నం అనాధాశ్రమం పాఠశాలలో విష ఆహారం తిన్న విద్యార్థులు విగత జీవులుగా మారిన సంఘటనను పురస్కరించుకొని సోమవారం చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని అంజలి శనివారం కిటుముల పంచాయతీల పరిధిలోని జంగం చెట్టు, నిమ్మలపాలెం గ్రామాలకు చెందిన కొర్ర సదా, తాంబేలి జాషువా ల ఆస్పత్రికి చేరిన మృతదేహాలను ఆయన సందర్శించి, విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేసిన ఆయన వైద్యులు ఎవరు ఆసుపత్రిలో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆరోగ్యశాఖ జిల్లా అధికారి జమాల్ భాషా తో ఫోన్లో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలుషిత ఆహారం తిన్న విద్యార్థులకు అనాధాశ్రమం నిర్వాహకులు ప్రధమ చికిత్స చేయించకుండా వారి వారి ఇళ్లకు పంపడం వలననే పరిస్థితి విషమించి విద్యార్థులు విగత జీవులయ్యారని, దీనికి ఆశ్రమం నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికే ముగ్గురు మృత్యువాత పడగా పలువురు ఆసుపత్రులలో అల్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించడంతోపాటు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి రామకృష్ణ, సిఐ రమేష్, అదనపు ఎస్ఐ వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, జీకే వీధి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, కృష్ణారావు, గిరి ప్రసాద్, బలపన్ సర్పంచ్ రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ పేట్ల పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో“మొబైల్ రికవరీ మేళా

### బాధితులకు డీఎస్పీల చేతుల మీదుగా మొబైల్ ఫోన్లను పంపిణీ


**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19**

జిల్లా పోలీసులు 7వ విడతలో రికవరీ చేసిన 284, రూ.32 లక్షల విలువగల మొబైల్ ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు డీఎస్పీలు బాధితులకు అందజేశారు. ఇప్పటి వరకు మొత్తం సుమారు 3,300 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 7 విడతల్లో 1,930 మొబైల్ ఫోన్ల ను (సుమారు విలువ రూ.2 కోట్ల 77 లక్షల రూపాయలు) పోగొట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ, కేరళ రాష్ట్రాలు నుండి బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే జజిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్:95052 00100 కు అని టైప్ చేయడం ద్వారా లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నాం. అనకాపల్లి జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే 7వ విడతలో భాగంగా వివిధ ఉమ్మడి జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు %ఇ% పశ్చిమ గోదావరి, కృష్ణా, కడప నుండి రికవరీ చేసిన 284 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్.బి డీ ఎస్పీ బి.అప్పారావు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబులు సోమవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మొబైల్స్ ట్రేస్ చేసిన ఐటి కోర్ సిబ్బందిని మరియు అనకాపల్లి పట్టణ సిబ్బందిని డీఎస్పీలు అభినందించారు. ఈ సంధర్భంగా డీఎస్పీలు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు 284 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్ మరియు సి.సి.ఎస్ హెచ్.సీలు కిరణ్, లక్ష్మీపతి మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ ఫోన్లు పొందిన వ్యక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణరావు, అప్పలనాయుడు మరియు ఐటీ కోర్ ఎస్సై రఘువర్మ మరియు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## విషాహారంతో... అప్రపత్తమైన అధికార యంత్రాంగం...

### చిన్నారులకు వైద్య చికిత్స కై అప్రమత్తమైన మండలయంత్రాంగం




**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 19:**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నంలో జరిగిన విషాహార సంఘటన కొయ్యూరు లో కలకలం రేపింది. దీనికి కారణం బాధిత చిన్నారులు అధిక మంది మండలానికి చెందిన వారు కావడమే. కైలాస పట్నం అనాధాశ్రమంలో నిన్న విశాహారం తిని కొంతమంది అస్వస్థకు గురి కావడంతో పాటు ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన తెలిసిందే. మృతి చెందిన వారిలో ఒకరు మండలానికి చెందిన డౌనూరు పంచాయతీ రేల్లలపాలెం విద్యార్థిని గెమ్మెలి భవాని (13) కాగా మరో ఇద్దరు చింతపల్లి మండలానికి చెందిన వారు. అయితే ఈ విషాహారం తో అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో మండలం లోని బూదరాళ్ల డౌనూరు ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉన్నారు. ఈ విద్యార్థులందరిని నిన్న సాయంత్రమే అనాధాశ్రమ యాజమాన్యం వారు తల్లిదండ్రులకు అప్పగించగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు ఆ విద్యార్థులను అందర్నీ స్థానిక వైద్య రెవెన్యూ పోలీస్ తదితర మండలాధికారులు అప్రమత్తమై బాధిత చిన్నారులను మండలంలోని డౌనూరు, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రప్పించి తక్షణ వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. భూదరాళ్ల పంచాయతీ తిములోవ గ్రామంనుంచి వచ్చిన పాంగి అంజలి పాంగి లావణ్య, పాంగి అనిత పాంగి నందిని, పాంగి జగన్, పాంగి శివాజీ కొర్ర గణేష్,, కొర్ర సురేష్ ఎనిమిది మంది విద్యార్థులకు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించారు. బాధిత చిన్నారులకు అందుతున్న వైద్య చికిత్స తీరును, వారి ఆరోగ్య పరిస్థితిని తాసిల్దార్ తిరుమలరావు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్, బూదరాళ్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, వీఆర్వో పండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో దుర్గామాత ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19**

మండల కేంద్రంలో దుర్గామాత ఆలయాన్ని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఘనంగా ప్రారంభించారు. సోమవారం ముంచంగిపుట్టు మండల కేంద్రంలో దుర్గామాత ఆలయాన్ని ప్రారంభానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్ కు మండల వైసిపి శ్రేణులు, దుర్గామాత ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. రాఖీ పౌర్ణమిను పురస్కరించుకుని అమ్మవారు ఆలయ ప్రారంభానికి ముందు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయాన్ని అమ్మవారి విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన నిత్యం ఉండాలని ఆకాంక్షించారు. దుర్గమ్మ వారి ఆశీస్సులు గిరిజనులపై నిత్యం ఉంటాయని తెలిపారు. జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మూర్తి దంపతుల సహకారంతో ముంచంగిపుట్టులో దుర్గమ్మ వారి ఆలయ నిర్మాణం చేయడం నిజంగా శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కోరుకుంటున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల వైసిపి అద్యక్షుడు పాంగి పద్మారావు, సుజానకోట ఎంపీటీసీ శుభలక్ష్మి, వైసిపి నేతలు అరబీరు జగబంధు, కూడ మత్స్యలింగం, దామోదరం,తిరుపతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తన సహోదరులకు రాఖీ కట్టిన జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

### “నాకు నువ్వు రక్ష - నీకు నేను రక్ష’ అనే సంకేతమే రాఖీ



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 19**

ఉమ్మడి విశాఖ జిల్లాల చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర తన సహోదరులకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల తమ స్వగృహంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్న అరబీరు జగబందుతో పాటు వైసిపి నాయకులకు ఆమె రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధురబంధమే రక్షబంధన్ అన్నారు. రక్షాబంధన్, రాఖీగా పిలువబడే ఈ పండుగ సోదర సోదరీ మణులు అత్యంత పవిత్రంగా వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకుంటారన్నారు. “నాకు నువ్వు రక్ష –నీకు నేను రక్ష అనే” సంకేతాన్ని చాటి చెప్పేలా రాఖీ పండుగ ప్రతి ఏడాది శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా జరుపుకుంటా మన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పాంగిపద్మారావు,తిరుపతి, రామరాజు, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.బి.కేల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు పంపిణి

### వ్యవసాయధికారిణి ఉమాదేవి



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 19**

మండలంలో వరి ఇతర పంటలు వేసిన రైతులకు సబ్సిడీ పై అందించే యూరియా ఎరువు ను ముమ్మరంగా పంపిణి చేస్తున్నట్టు మండల వ్యవసాయధికారిణి ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రం వద్ద ఉన్న వ్యవసాయ కార్యాలయం లో రెండవ విడత సరఫరా అయిన 12 టన్నులు యూరియా ను రాజేంద్రపాలెం, చీడిపాలెం, కొయ్యూరు పంచాయతీల్లో హార్హులైన రైతులకు పంపిణి చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఇప్పటికే తొలి విడత ప్రభుత్వం సరఫరా చేసిన ఎరువులు పంపిణి పూర్తి అయినట్టు తెలిపారు. ఇవికాక మరో 12 టన్నుల ఎరువులు రవాణాపల్లి, శరభన్నపాలెం ఆర్ బి కే లకు రానున్నట్టు తెలిపారు. దాదాపు అన్ని ప్రాంతాల్లోఎరువులు(యూరియా) పంపిణి చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 24 టన్నులు ఎరువులు పంపిణి పూర్తి కాక అవసరాన్ని బట్టి ఎరువులు సిద్ధం చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాదికారిణి ఉమాదేవి తెలియజేసారు. ఈ ఎరువులు పంపిణి కార్యక్రమం లో అసిస్టెంట్ ఏఏఓ లు ఉషా, సతీష్ తో పాటు కొయ్యూరు, చీడిపాలెం రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### కార్యక్రమానికి 25 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19**

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలను డీఎస్పీ ఎం.ఉపేంద్రబాబు జారీ చేశారు. అనకాపల్లి, ఆగస్టు 19న జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 25 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా డీఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ శ్రీ బి.అప్పారావు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైస్ జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞత చింతపల్లి ఎంపీటీసీ 2 జయలక్ష్మి



**చింతపల్లిఆగస్టు 19 పెన్ పవర్**

చింతపల్లి సెగ్మెంట్ -2 ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి గారి భర్త గారు ఇటీవల ఆకస్మాత్తు గా మరణించారు.. ఇ విషయంపై అల్లూరి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గారిని కలసి పార్టీ తరపున ఆర్థిక సహాయం కోరగా.. ఆమెను గౌరవ వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలవడం జరిగింది.. వెంటనే స్పందించిన జగనన్న ఈ విషయాన్ని ఉమ్మడి విజయనగరం జిల్లా ఛైర్పర్సన్ శ్రీ చిన్న శ్రీను గారికి చెప్పడం జరిగింది. ఈరోజు విజయనగరంలో అల్లూరి జిల్లా అధ్యక్షులు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గారితో చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష,కలసి విజయ నగరం ఛైర్పర్సన్ చిన్న శ్రీను గారిని వారి స్వగృహంలో కలవడం జరిగింది. ఈరోజు చిన్న శ్రీను గారి చేతులు మీద వైస్సార్సీపీ పార్టీ తరపునుంచి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్ ఆత్మీయ వీడ్కోలు

ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ దీపిక










**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 19**

జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్ ని ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక నిర్వహించారు. అనకాపల్లి పట్టణం, ఆగస్టు 19న జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆధ్వర్యంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ బదిలీ సందర్భంగా అనకాపల్లి పట్టణ పోలీస్ గెస్ట్ హౌస్ నందు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఆఫీసులో పోలీస్ కంప్యూటర్స్ లో డీఎస్పీగా పని చేస్తూ పదోన్నతిపై అనకాపల్లి జిల్లాకు వచ్చి ముగ్గురు జిల్లా ఎస్పీలతో పనిచేసి విశేష సేవలు అందించారు. రాష్ట్ర ఇంటిలిజెన్స్ కు బదిలీ పై వెళుతున్న సందర్భంగా జిల్లా అధికారులు అదనపు ఎస్పీ రెండున్నర సంవత్సరలలో అనకాపల్లి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు బందో బస్తులు, శాంతిభద్రతలు సమస్యలు, ఎస్సై రిక్రూట్మెంట్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విధులు మరియు పోలీస్ పరిపాలన విభాగం తదితర విధులలో క్రమశిక్షణ, నిబద్ధత తనదైన శైలిలో ప్రశంస పూర్వకమైన విధులు నిర్వహిస్తూ అధికారులు సిబ్బంది యొక్క మన్ననలు పొందారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలో విజయవంతంగా విధులు నిర్వహించడంలో జిల్లా అధికారులు, సిబ్బంది మద్దతు మార్గదర్శకత్వం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీ ఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారదా మరియు జిల్లా ఇన్స్పెక్టర్ లు మరియు ఎస్సైలు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మీ పెన్షన్ దార్లకు అవగాహన సదస్సు



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 19**

బేస్తవారిపేట మండలం మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ సైనికుల కార్యాలయంలో మాజీ సైనికుల అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా మాజీ సైనికుల వెల్ఫేర్ ఆఫీసర్ ఎం రజని కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రజిని కుమారి మాట్లాడుతూ పెన్షన్ దారులు మరియు వితంతువులు సమస్యలపై చర్చించారు. మాజీ సైనికులకు ఇంటి పన్ను రద్దు విధానము, ఐడెంటి కార్డులు సరిగా లేనటువంటి వారికి కొత్త ఐడి కార్డులు ఇచ్చేందుకు మరియు పెన్షన్ డాక్యుమెంట్లో సమస్య ఉన్న సమస్యలపై ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండలం మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి మరియు పూనూరు గురువారెడ్డి, కె వెంకటరెడ్డి, శ్రీనివాసులు,జనార్ధనరావు, షేక్ వలి మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దారపనేని దంపతులు



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 19**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన దారపనేని రాజేంద్ర ప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పవిత్రను పీజీ పల్లి మండలం చిరుకూరి వారి పల్లె గ్రామ వాస్తవులు చిరుకూరి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని వెంగళమ్మ దంపతుల ఏకైక కుమారుడు శ్రీనివాసుల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి చిరుకూరి వారి పల్లె గ్రామంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. వేద పండితులు విరపు కుమారస్వామి వేదమంత్రాల నడుమ మంగళ హారతుల మధ్య వధూవరులకు వివాహము జరిపించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్,తిరివీధి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, చిరుకూరి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## జాతీయ స్థాయి "రోప్ స్కిప్పింగ్" పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక



**పెద్దదోర్నాల పెన్ పవర్ ఆగస్టు 19**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలు యం. విజయలక్ష్మి గోల్డ్ మెడల్ 9.వ.తరగతి, షేక్ .అసిఫా స్వర్ణ పథకం8.వ.తరగతి, కె. కృష్ణవేణి బాయి సిల్వర్ మెడల్, 7.వ.తరగతి, జి. రిషి రజిత పతకం 7.వ.తరగతి లు రాష్ట్ర స్థాయిలో జరిగిన అండర్ - 14, 17 క్యాటగిరి స్కిప్పింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచి "స్వర్ణం, రజితం" పతకాలు కైవసం చేసుకుని "విజయభేరి మోగించి" ... జాతీయ స్థాయి " జంప్ రోప్ స్కిప్పింగ్" ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ .వి. నారాయణరెడ్డి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్ హెచ్. రామా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి ఎంపిక కార్యక్రమం గత నెల జులై 28 .వ.తేదీన నంద్యాల జిల్లా కేంద్రం "ప్రదమానంది ఆలయం" నందు రాష్ట్ర స్థాయి జంప్ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొని, ప్రతిభను చాటి 4గురు జాతీయ స్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగినది. జాతీయ స్థాయి పోటీల వేదిక ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు వచ్చే నెల సెప్టెంబర్ - 12 నుండి 14 వ.తేది వరకు మహారాష్ట్ర లోని "నాందేడ్" నగరంలో జరిగే జాతీయ స్థాయి "జంప్ రోప్ స్కిప్పింగ్" ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించవలసి ఉంటుంది. కానీ వీరికి దాతలు చేయూత నిచ్చి, ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ .వి. నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ. కేవలం చదువుకే పరిమితం కాకుండా ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడాంశంలో ప్రావీణ్యం పొంది ఉండాలని, మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కూడ మంచి ప్రతిభను చాటి, గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ గారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి , శరీర ధారుధ్యానికి ఎంతో దోహదపడతాయని, జాతీయస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి, మన రాష్ట్రానికి, జిల్లాకు, మండలానికి మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. అభినందన వెల్లువ మారుమూల ప్రాంతంలో పుట్టి, రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభను చాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన బాల బాలికలు విజయలక్ష్మి , ఆసిఫా, కృష్ణవేణి , రిషిలను మరియు శిక్షణ ఇచ్చి, తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ మరియు హెచ్. రామా నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. నారాయణ రెడ్డి, విద్యాశాఖ అధికారి. బి . మస్తాన్ నాయక్ , ఎస్.ఎం.సి. చైర్మన్ ఎస్.కె ఖాదర్ వలీ, స్టాఫ్ సెక్రటరీ వి. నాగ మూర్తి , విజయ మాణిక్యం, అనసూయ దేవి, కిరణ్ కుమార్ గారు, పోలయ్య , మీటే నాయక్, శివ కుమారి, చంద్రమౌళి , ఆవులయ్య, యోగా మాస్టర్స్ ఎ.మహేశ్వర్ రెడ్డి , పి.ప్రేమ్ చంద్, గోపి రెడ్డి మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందించారు.

## దొనకొండ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై కే.విజయ్ కుమార్

**దొనకొండ, పెన్ న్ పవర్ ఆగస్టు 19**



దొనకొండ నూతన ఎస్సైగా విజయ్ కుమార్ ను నియమిస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు ప్రస్తుతం తాళ్లూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయ్ కుమార్ దొనకొండకు బదిలీ అయ్యారు దొనకొండలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎల్ సంపత్ కుమార్ ను వి ఆర్ కు పంపించడమైనది. ప్రకాశం జిల్లా దొనకొండ లో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం తాళ్లూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కె,విజయ్ కుమార్ ను దొనకొండకు బదిలీ చేశారు ఇందులో భాగంగా ముందుగా ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు అనంతరం పలువురు నాయకులు శాలువా కప్పి సన్మానించారు దొనకొండ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ ను విఆర్ కు బదిలీ చేశారు. అనంతరం స్టేషన్లో ఎలక్ట్రానిక్ మీడియా వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ. చట్ట విరుద్ధంగా ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే వారికి కఠిన చర్యలు తప్పవంటూ డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు నంబర్ లేకుండా వాహనాలు నడపటం, మత్తు పదార్థాలు విక్రయాలు మరియు సేవించడం వంటివి నిషేధించడమైనదని, ఎవరికి ఏ సమస్య ఉన్నా పోలీస్ వారు మీకు అందుబాటులో ఉంటారంటూ ఎవరు నేరాలకు అలవాటు పడకుండా పోలీస్ వారికి సహకరించాలని తదితరాంశంలపై విలేకరుల సమావేశంలో పలు సమస్యలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో 308వ పౌర్ణమి హోమం





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 19:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత శ్రీ హేమ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానంలో 308వ పౌర్ణమి హోమం నిర్వాహకులు,ఆలయ కమిటీ కన్వీనర్ అల్లం వెంకటేశ్వర ఆధ్వర్యంలో సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హోమ పూజలో కొల్లూరు గ్రామానికి చెందిన వో లేటి యోగేశ్వరరావు-రమాదేవి దంపతులు పాల్గొన్నారు. హోమంలో హయగ్రీవ స్వామి వారికి ఆహుతులు ఇవ్వబడ్డాయి. కె.వి.రామారావు సహకారంతో జరిగిన హోమంలో తూనుగుంట్ల ఝాన్సీరాణి,కొత్త మాసు నాగలక్ష్మి, అద్దేపల్లి నాగలక్ష్మి,పద్మ, బొమ్మిశెట్టి వాణి, కుసుమ,మాటూరు ఝాన్సీ,వరలక్ష్మి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఫోటోగ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 19**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు పొదిలిలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ జరిగింది పట్టణ శివారులోని శ్రీపతి నగర్ కాలనీకి చెందిన 40 కుటుంబాలకు దుప్పట్లను అందజేశారు ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షులు రావూరి శ్రీకాంత్ మాట్లాడుతూ తమ సంఘం సమాజ సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తుందన్నారు అందులో భాగంగానే శ్రీపతి నగర్ కు చెందిన పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు భవిష్యత్తులో కూడా తమ సంఘం సమాజ సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని శ్రీకాంత్ చెప్పారు అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ సిహెచ్ శ్రీనివాసులును సంఘం సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అశోక్, జి శ్రీనివాసులు, సిహెచ్ శ్రీనివాసులు, కృష్ణ, శ్రీధర్, వి శ్రీనివాసులు, ప్రవీణ్, దేవా, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, రాజు, సురేంద్ర, అభి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కావలి సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన శాసనసభ్యులు కావ్య

**కావలి పెన్ పవర్ ఆగస్టు 19**

నెల్లూరు జిల్లా లోని సోమశిల డ్యాం పరిశీలన రైతుల తో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు బొకేతో స్వాగతం పలికారు. మంత్రులు ఆనం రామనారెడ్డి పొంగూరు నారాయణతో కలిసి ఎల్వ్యాడ్ వద్ద కు చేరుకొని చంద్రబాబుని సత్కరించి బొక్కెను అందజేశారు అనంతరం చంద్రబాబుతో కలిసి ఎమ్మెల్యే కావ్య బస్సులో డ్యాం పరిశీలనకు వెళ్లారు. అనంతరం సభా స్థలానికి చేరుకున్న తర్వాత కావలి నియోజకవర్గం శాసనసభ్యులు కావ్య సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని అందించారు.



### ఆక్స్ ఫర్డ్‌లో ఘనంగా

## రాఖీ పౌర్ణమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లో గల బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ రక్షాబంధన్ వేడుక జరుపుకుంటారని అన్నారు.ఈ రాఖీ పండుగ సోదరి, సోదరుల ప్రేమకు ప్రతీక అని,ఈ రక్షాబంధనం లో దాగిన మూడు పోగుల దారం,మూడు ముడులు ఆరోగ్యం, ఆయువు,సంపదకు సంకేతం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్,సునీత తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సద్వినియోగం చేసుకోవాలి



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19:**

ఉపాధ్యాయులందరూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి జి. సుధీర్ బాబు అన్నారు. సోమవారం వివిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు మండలాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు అందరూ తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా పద్ధతులను, బోధనోపకరణాలను తయారు చేసుకుని ప్రదర్శనగా ఉంచాలన్నారు. నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచు కోవడానికి పాఠశాల సముదాయ సమావేశాలు ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు ప్రణాళికాబద్ధంగా బోధించాలని, అందుకు అవసరమైన టీఎల్ఎం, లెసెన్ ప్లాన్ లు, వార్షిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర సహకారంతో శ్రీ సిటీ,రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తున్నది. జీ పాండు

**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు 19**

విశ్రాంతి అనేది లేకుండా రాష్ట్రం అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రెండు నెలల పరిపాలనల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా నడుస్తున్నాయని సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసిన బిజెపి శ్రీకాళహస్తి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్జీ జి పాండు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు ప్రారంభించబోతున్నమని తెలియజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన అనంతరం తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీ లో పరిశ్రమల ఉత్పత్తుల అలాగే పరిశ్రమల శంకుస్థాపన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇలా రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా. ఆంధ్రప్రదేశ్ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపడం జరిగితోందని బిజెపి శ్రీకాళహస్తి నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ జి పాండు తెలిపారు.



# ఘనంగా మూలమూర్తి జయంతి ఉత్సవాలు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

శ్రావణ పూర్ణిమ సందర్భంగా కందుకూరు కోవూరు రోడ్డు నైమిశాశ్రమ శ్రీ శ్రీ పంచముఖ అంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వెలసి వున్న విఖనసమహర్షి మూలమూర్తికి వైభవంగా శ్నపన తిరువంజనాది కార్యక్రమాలు నిర్వహించి జయంతి ఉత్సవాలు భక్తులు నిర్వహించారు. వేదాలను క్రోడీకరించి మంత్రశాస్త్రము సృష్టించిన విష్ణుమూర్తి మానస పుత్రుడైన విఖనసమహర్షి జయంతిని శ్రావణ పూర్ణిమ తిథినాడు భక్తులు జరుపు కుంటారు. అటువంటి మంత్ర శాస్త్రకారుని దివ్యమంగళ విగ్రహం ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా ఆలయ వ్యవస్థాపకులు శ్రీమాన్ గంజాం శేషాచార్యులు, గంజాం సంపత్ కుమారాచార్యులు, గారు ఇక్కడ ప్రతిష్టింప చేశారు.నాటినుండి స్వామి వారి జయంతి వేడుకలను భక్తులు వైభవోపేతంగా నిర్వహించటం ఆనవాయతీ గా మారింది. ఈ సంవత్సరం వేడుకలను శేషాచార్యుల పర్యవేక్షణలో నారాయణం రఘురామాచార్యులు లాంఛనంగా ప్రారంభించారు. షోడశోపచార పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం సభ్యులు అందరు కలసి విశ్వా వసు నామ సంవత్సర విఖనస జయంతి వేడుకలను మరింత విశేషంగా ఘనంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమం లో విగ్రహదాత ప్రముఖ ఆర్. ఎమ్.పి. రాధాకృష్ణమాచార్యులు, వివిధ గ్రామాల ఆలయాల అర్చక స్వాములు పలువురు భక్తులు పాల్గొన్నారు.






# మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య - రాఖీ పౌర్ణమి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

### చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

### రాఖీ పౌర్ణమి జరుపుకున్న చిన్నారులు



**చీరాల, ఆగస్టు 19,పెన్ పవర్**

మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండ య్య అన్నారు. రాఖీ పర్వదినా న ప్రజా హిత బ్రహ్మకుమారి ఈ శ్వరీయ విద్యాలయం నందు, తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపిం చే అక్కా చెల్లెళ్లకు, చీరాల శాస న సభ్యులు మద్దులూరి మాల కొండయ్య, రాఖీ పండుగ శుభా కాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మా ట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్ష పాతి అని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడమే కాకుండా, ప్రభుత్వ పరంగా ఇ చ్చే పథకాలను, ఆస్తులను మహిళామతల్లుల పేరు పైనే ఇచ్చే సంస్కరణ, తెచ్చింది కూడా తెలుగుదేశమే నని అన్నారు. మహిళా సాధికారత కోసం 'డ్వాక్రా' సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో, మహిళా సంక్షే మం కోసం కృషిచేశామన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్ర త, అభివృద్ధికి, కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందని ప్రకటి స్తూ... ఈ 'రక్షాబంధన్' సమ యంలో మరోసారి శుభాకాం క్షలు తెలుపుతూ, అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇ చ్చారు. తొలుత ఎమ్మెల్యే కొం డయ్య కు, విద్యాలయ నిర్వా హకులు మర్యాద పూర్వకంగా ఘనసన్మానం చేశారు. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా చిన్నా రులు సైతం, రాఖీ పౌర్ణమి వేడు కలనుఘనంగాజరుపుకున్నారు.

### డ్రైవర్ కాలనీలోని అక్రమ నీటి కొళాయిల

# లెక్క తేలాలసిందే!

### అక్రమ కొళాయి కనెక్షన్ల వసూళ్ల రాజాలపై చర్యలు చేపట్టాలి!

### టీడీపీ ఎస్.సి. సెల్ అధ్యక్షులు రవి డిమాండ్





**పలమనేరు ఆగస్టు 19, (పెన్ పవర్)**

నియోజకవర్గ పరిధిలోని,గంగవరం పంచాయతీ పరిధినందు డ్రైవర్ కాలనీలోని అక్రమ నీటి కొళాయిల లెక్క తేలాలసిందేనని,కనెక్షన్ల పేరుతో అక్రమ వసూళ్ల రాజాలపై చర్యలు చేపట్టాలని ఆయన మీడియా ద్వారా సోమవారం ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీప్రభుత్వ హయాంలో డ్రైవర్ కాలనీనందు వార్డు మెంబర్లుగా గెలిచిన ప్రజాప్రతినిధులు మరియు వైసీపీ నాయకులు కాలనీలో కొన్ని ఇండ్లకు త్రాగునీటి కొళాయి ఇస్తామని, అందుకు పంచాయతీ నందు చలానా కట్టాలని, కట్టిన సొమ్ముకు చలానా ఇప్పిస్తామని చెప్పి స్థానికుల నుండీ అక్రమంగా వేలాది రూపాయలు తీసుకుని కొళాయి కనెక్షన్లు ఇచ్చారు.అంతవరకు బాగానే ఉంది వార్డు మెంబర్లు,వైసీపీ నాయకులు డబ్బులు కట్టించుకుని సంవత్సరాలు గడిచినా కొళాయిలకు సంబంధించి పంచాయతీ కార్యాలయ చలానాలు మాత్రం ఇవ్వలేదు.ఇదే విషయాన్ని పలుసార్లు ప్రజాప్రతినిధులు,నాయకుల వద్ద అడిగినా సరైన సమాధానం ఇవ్వకపోగా,మరోసారి అడిగితే కనెక్షన్లు కట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు పలువురు బాధితులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన అన్నారు. కావున పంచాయతీ అధికారులు డ్రైవర్ కాలనీ నందు త్రాగునీటి కొళాయిల సర్వే జరిపి అసలైన లబ్ధిదారులు, మరియు అక్రమ కనెక్షన్ల భాదితులను పంచాయతీ అధికారులు గుర్తించాలని డిమాండ్ చేశారు.అక్రమ త్రాగునీటి కొళాయి కనెక్షన్ల వసూళ్ల రాజాల వివరాలు కూడా పూర్తిగా తెలియాల్సి ఉందని,అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అన్నారు.అలాగే డ్రైవర్ కాలనీ లోనే కాకుండా గంగవరం పంచాయతీ మొత్తంలో కూడా అక్రమ కనెక్షన్ల లెక్క చూడాలని ఆయన అన్నారు.

## అనివేటి మండప నిర్మాణానికి భక్తులు సహకరించాలి



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

కందుకూరులోని శతాబ్దాల నాటి ప్రాచీన ప్రసిద్ధి గ్రామ దేవత అంకమ్మ తల్లి ఆలయంలో రూ.4 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అనివేటి మండప నిర్మాణానికి భక్తులు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు సోమవారం కోరారు. మండప నిర్మాణానికి స్వచ్ఛందంగా విరాళాలు సమర్పించ తలచే భక్తులు కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు. అనివేటి మండపం నిర్మాణం కొరకు సహకారం అందించే భక్తులు, దాతలు సంప్రదించ్చాల్సిన ఫోన్ నెంబర్లు. 9849724477, 9866697366, 9441874955, 98480 99638, 9948162244, 9849596774 అని వారు తెలిపారు.

## నేటి నుండి గాలికుంటు వ్యాధికి టీకాలు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 19**

నేటి నుండి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ చెన్నకేశవులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి వచ్చే నెల 18వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో ఉచిత టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. 20వ తేదీ కోవూరు, 23న పందలపాడు, 26న జిల్లెల్లమూడీ, 28 కొండి కందుకూరు, 30 నరిశెట్టి వారి పాలెం, వచ్చేనెల 1వ తేదీ పలుకూరు, 5వ తేదీ విక్కిరాలపేట, 8న బలిజిపాలెం, 10 న కమ్మవారిపాలెం, 12 జి మేకపాడు, ఆగస్టు 20 మాచవరం 24 మోపాడు 27 శ్రీరంగరాజపురం 28 పాలూరు 30 దొండపాడు వచ్చేనెల 1 కొండ ముడుసు పాలెం, 4 ఓగూరు, 8న మహాదేవపురం, 10 కంచరగుంట, 12 అనంతసాగరం 18వ తేదీ వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమం జరుగుతున్న తెలిపారు. కావున పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చెన్నకేశవులు కోరారు.

## రెండు చేతులు లేవు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించండి

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 20**

మార్టూరు మండలం తాడి వారి పాలెం గ్రామానికి చెందిన గన్నవరపు నాగరాజు చేసుకుంటూ భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్న క్రమంలో తుళ్లూరు గ్రామంలో 2019 సంవత్సరంలో తాపీ పని చేస్తూ కరెంటు తీగలు తగిలి తీవ్రమైన గాయాలతో రెండు చేతులు తీసివేయారని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయంలో ఎన్నిసార్లు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగిన సరైన న్యాయం జరగలేదన్నారు. 2019 సంవత్సరం నుంచి తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మార్టూరు సిఐ కి ఫిర్యాదు చేసిన కూడా నాకు తగిన విధంగా న్యాయం జరగలేదని బాధితుడు ఆరోపిస్తున్నారు. నా కుటుంబ పోషణ కూడా ఇబ్బంది కరంగా ఉందని ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని అధికారులు విచారణ జరిపి తగిన విధంగా న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.



# అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

## ఎమ్మెల్యే ముత్తుములకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన సోదరి గీత



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19

రాఖీ పౌర్ణమి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ప్రశాంతి నగర్ లో నివాసం ఉంటున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి వారి సోదరి చిట్యాల గీత రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వారి సోదరిని ఆశీర్వదించారు ఈసందర్భంగా నియోజకవర్గంలోని ఆడపడుచు లందరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు.



గిద్దలూరు ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మెప్మా సిబ్బంది

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి కి పట్టణంలోని మెప్మా సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి రాఖీలు కట్టి, స్వీట్లు తినినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా, పద్మ, మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముత్తుములకు రాఖీ కట్టిన తెలుగు మహిళలు

రాఖీ పౌర్ణమి సందర్భంగా గిద్దలూరు పట్టణ తెలుగు మహిళలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి రాఖీ కట్టి స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు బొంతా లక్ష్మీదేవి, షేక్ ఫాతిమా, చిటికెన లలితా, వెలుతుర్ల మల్లీశ్వరమ్మ, నంద్యాల లక్ష్మి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



పొన్నూరు పెన్ పవర ఆగస్టు 19

పొన్నూరు పట్టణం ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు వి. రామ కోటేశ్వరి తనిఖీలు నిర్వహించారు.యూరియా, డిఏపి,కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయి.అలాగే మండలంలోని ఏడు డీసీఎంఎస్, నిడుబ్రోలు సొసైటీ, పీటి పర్రు సొసైటీ, దో ప్పలపూడి సొసైటీ, మునిపల్లి సొసైటీ, చింతలపూడి సొసైటీ, పెదపాలెం సొసైటీ, భారతి నగర్ సొసైటీ సొసైటీలలో డిఏపి,కాంప్లెక్స్ యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయి. అందరూ డిఐపి, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడుకోవాల్సిందిగా రైతులకు సూచించడం అయినది. డీలర్లు ఎవరైనా ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం సహాయ వ్యవసాయ సంచాలకులు హెచ్చరించారు. రైతులు మొదటి దపా కి అవసరమైన ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని తర్వాతి ద ఫాలకి కూడా అవసరమైన ఎరువులు కొనుగోలు చేయరాదని సూఛించారు.అన్ని ఎరువులు ఎప్పుడు అందుబాటులో ఉండేటట్లుగా చూస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట రామయ్య తనిఖీలలో పాల్గొన్నారు.

# మహిళలల జోలికొస్తే ఉరిశిక్ష విధించాలి

### ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మి

పెన్ పవర్ పామూరు ఆగస్టు 19

మహిళల జోలికి వచ్చే ఆగటానికి ప్రభుత్వం వెంటనే ఉరితీయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమీ అన్నారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, కనిగిరి బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై హాత్యా , అత్యాచారాన్ని చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆమె అన్నారు. దేశంలో ప్రజల ప్రాణాలు కాపాడే మహిళా వైద్యులకు రక్షణ కరువైందన్నారు. దుర్మార్గంగా హత్య చేసిన వారిని ఆ రాష్ట్ర ప్రభుత్వం కాపాడటం సిగ్గుచేటని, దోషులను కఠినంగా శిక్షించకుండా వారికి మద్దతు తెలిపినవరికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించి వారి తల్లి తండ్రులకు చెప్పడం, దోషులను శిక్షించకుండా కాపాడే ప్రయత్నాన్ని చేయడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే న్యాయ విచారణ జరిపించి దోషులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



నిర్భయ చట్టాలు చేసినా మహిళలపై దాడులు హత్యలు అత్యాచారాలు తగ్గలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని న్యాయ విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే.మాల్యాద్రి,జెవివి కే శంకర్ ,ఐద్వా మండల అధ్యక్షురాలు భానుమతి ,.షేక్ మదారమ్మ, షేక్ ఖాదర్బీ, మస్తా న్ భి , రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం ఊట ధ్వంసం చేసిన సెబ్ అధికారులు



గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు19

సెబ్ సిఐ కొందరెడ్డికి కి అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి గిద్దలూరు మండలంలోని బురుజు పల్లి గ్రామ శివారులో దాడులు నిర్వహించగా చెరువు కట్ట వద్ద గల ముళ్ళ పొదల మాటున నాటు సారాయి తయారు చేయు బట్టిని కనుగొన్నారు సదరు ప్రదేశంలో ముగ్గురు వ్యక్తులు సెబ్ అధికారుల రాకను దూరం నుంచి గమనించారని పట్టుకునే ప్రయత్నం గా వారు బురుజు పల్లి గ్రామం వైపు పలాయనం చిత్త గించారని సిఐ కొండారెడ్డి తెలిపారు పారిపోయిన వ్యక్తులను బురుజు పల్లి గ్రామస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. అంతట ముండ్లపొదల మాటను పరిశీలించగా మొత్తం ఆరు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో ఒక్కొక్క దానిలో 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊట మొత్తం 1200 లీటర్ల బెల్లపు ఊట ను కనుగొని ధ్వంసం చేశామన్నారు కాకుండా 20 లీటర్ల నాటు సారాయిని కనుగొని సదరు నాటు సారాయిని మధ్యవర్తుల రిపోర్ట్ ప్రకారం సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. పారిపోయిన వ్యక్తులు యొక్క వివరములు సేకరించామని తెలిపారు. ఈ దాడుల్లో అధికారులు గిద్దలూరు సెబ్ సిబ్బంది పి వెంకటేశ్వర్లు, ఎం సాయి పాల్గొన్నారు.

# వైద్యురాలి అత్యాచారం, హత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ర్యాలీ


గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19

కోల్ కత్తా లో జరిగిన వైద్యురాలి అత్యాచారం, హత్య కేసులో న్యాయం కోసం డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ ఐ అద్భార్యం లో నిరసన ర్యాలీ ని నిర్వహించారు. రక్షణ చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయాలని వారు డిమాండ్ చేశారు. కోల్ కతా లో ఆర్.జీ.కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9వ రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూ, ఎస్ ఎఫ్ ఐ అద్భార్యం లో స్థానిక తహసీల్దర్ కార్యాలయం ఎదురుగా మానవహారం చేసి నిరసన తెలియ జేశారు . ఈ సందర్భంగా ఎస్ ఆఫ్ ఐ నాయకులు మాట్లాడుతూ దేశంలొ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మహిళల మాన, ప్రాణాలను కాపాడెందుకు



దేశ వ్యాప్తంగా మహిళల రక్షణ చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు ఎస్ ఎఫ్ ఐ నాయకులు డీ. తేజ కే.ఆరోన్ బి.ఈశ్వర్ వై అశోక ఏ.వినోద్ కె నవీన్ టి అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా రక్షాబంధన్









కావలి పెన్ పవర్ ఆగస్టు 19

జలదంకి లోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ అయ్యల రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు పిల్లల మధ్యలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు విద్యార్థి దశ నుండే దేశ రక్షణ అనే భావం విద్యార్థుల్లో అలవాటు క్రియా రూపంలో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించడం జరిగింది. ప్రతి బాలికతో ఒక బాలునికి రక్షాబంధన్ కట్టించి వారిచే నీవు నాకు రక్షణగా ఉండాలని ఒకరితో ఒకరు దేశభక్తిని చాటుకోవడం ఇద్దరం కలిసి దేశానికి రక్షణ అనే సూక్తిని అందరి చేత పలికించారు. విద్యార్థులు అందరూ ఒకరితో నొకరు ఇలా రక్షాబంధన్ జరుపుకోవడం వారిలో ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కరస్పాండెంట్ అయ్యల రెడ్డి తెలిపారు. అలాగే స్కూలు విద్యార్థులు ఒకరినొకరు స్వీట్స్ తినిపించుకొని విద్యార్థులు ఆహ్లాదకరమైన సంతోషంగా కేరింతల మధ్య వారిని చూస్తూ ఎంతో ఆనందాన్ని పొందారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా నాయకుని కాంట్రాక్టు రద్దు చేసిన మున్సిపాలిటీ

### వైకాపా నాయకుల పట్ల తెదేపా ప్రభుత్వం కక్ష సాధింపు




పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 19

కేవలం వైకాపా నాయకుడు అనే నెపంతో పొన్నూరు కూరగాయల మార్కెట్ ఆశీలు వసూలు కాంట్రాక్టు రద్దు చేశారని సీనియర్ నాయకులు షేక్ పెద్దగఫారి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక కక్ష సాధింపు చర్యలో భాగంగా తన వ్యాపారానికి గండి పెట్టారని వాపోయారు. వైకాపా నాయకులు వ్యాపారాలు చేయకూడదు అనే నెపంతో ఇలా చేశారని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న తన కారు కాంట్రాక్టు గతంలోనే రద్దు చేశారు. ఇప్పుడు కూరగాయల ఆశీలు కాంట్రాక్టు రద్దు చేశారన్నారు. వైకాపా నాయకుల ఆర్థిక మూలాలపై దెబ్బకొట్టేందుకే తెలుగుదేశం పార్టీ ఇలాంటి చర్యలకు ఒడిగట్టిందన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే కానీ ఇలా వ్యాపారాలపై దాడులు చేసి, అధికారం ఉందన్న అహంకారంతో తమ వ్యాపారాలను నాశనం చేయడం తెలుగుదేశం ప్రభుత్వానికి తగదు అన్నారు. అధికారం శాశ్వతం కాదని ఇలాంటి కక్షపూరిత చర్యలు పనికి రావని పేర్కొన్నారు.స్తానిక ఎమ్మెల్యే ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శివయ్య

భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 19



వ ం ా డ ల కేంద్రమైన భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా ఎం శివయ్య సో మవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల అనంతరం జరిగిన బదిలీలలో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐ గా బాధ్యతలు నిర్వ హించిన కాసుల శ్రీని వాసరావు ప్రకాశం జిల్లా సూళ్లూరుపేట బదిలీ కావటంతో , ప్రకాశంజిల్లా కొరిశపాడు లో యస్ ఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈయన బదిలీ పై భట్టిప్రోలు స్టేషనుకు వచ్చారు. ఎస్ఐ శివయ్యకు స్టేషన్ సిబ్బంది సాధన స్వాగతం పలికారు.

# హత్యను సుమోటగా స్వీకరించి విచారణ చేయడం శుభ పరిణామం ఐ. సాయి ప్రసాద్




కావలి పెన్ పవర్ ఆగస్టు 19

కోల్కత్తాలోని ఏజీ వైద్యశాలలోని జూనియర్ వైద్యురాలుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఘోరంగా దాడి చేసి అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని దేశవ్యాప్తంగా రాస్తారోకోలు నిరసనలు తెలియజేస్తున్నారు. సుప్రీంకోర్టు ఈ హత్యను సుమోటోగా స్వీకరించి తక్షణమే విచారణ చేపట్టడం శుభపరిమాణం శుభ పరిణామం అని జిల్లా ఎస్సీ అండ్ ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇసకల సాయిప్రసాద్ తెలిపారు. ఈ విచారణ చేపట్టడం బాధిత వైద్యురాలు కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ అండగా నిలబడుతుందని, అలాగే సమాజంలో రోజురోజుకు డాక్టర్స్ మరియు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయి. కాబట్టి అత్యవసరంగా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని సాయిప్రసాద్ తెలిపారు.

# మద్దిపాడు నూతన ఎస్ఐగా బి.శివరామయ్య బాధ్యతలు

మద్దిపాడు మండలం పెన్ పవర్ ఆగస్టు 19





ఈరోజు మద్దిపాడు పోలీస్ స్టేషన్లో పై అధికారుల ఉత్తర్వుల మేరకు విధులకు హాజరైనారు. ఈ సందర్భంగ ఎస్ఐ బి. శివ రామయ్య మాట్లాడుతూ మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపి ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి ప్రజల సమస్యలపై ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పై అధికారుల సూచనల మేరకు నడుచుకొని విధులను పారదర్శకంగా నిర్వర్తిస్తామని అన్నారు.

# విద్యుత్ షాక్‌తో గొర్రెల కాపరి మృతి



బెస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 19

బెస్తవారిపేట మండలంలోని గలిజేరు గుల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సింగరపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మరియు గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు తెలిపిన వివరాలకు మేరకు సింగరపల్లి గ్రామానికి చెందిన నారు రవి (18) విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు. సింగరపల్లి గ్రామ పొలాల్లో నారు రవి అనే వ్యక్తి గొర్రెలు మేపుకుంటుండగా పొలాల్లోని ముళ్ల కంచె కు విద్యుత్తు సరఫరా కావడంతో రెండు మేకలతో పాటు రవి అక్కడికక్కడే మృతి చెందాడు. సాయంత్రం వేళ గొర్రెలు ఇంటికి వచ్చి నారు రవి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల్లో వెతికారు. పొలంలోని ముళ్ళ కంచె వద్ద రవి మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే స్థానికులు బేస్తవారిపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఎస్సై నరసింహారావు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# కొర్ర పంటలో క్లస్టర్ డెమో

గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19

గిద్దలూరు మండలం పాములపల్లి గ్రామం లో "ఆహారం మరియు పోషకాహార భద్రతలో భాగంగా కొర్ర పంట లో క్లస్టర్ డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి వై విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొర్ర, సజ్జ,కంది, మొక్కజొన్న మొదలైన పంటల సుస్థిరమైన ఉత్పత్తి ఉత్పదకత పెంచుట నేల సారవత్వం పునరుద్దరణ దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.వివిధ రకాల వైవిద్య పంటలు పండించి రైతుల యొక్క ఆదాయ వనరులు పెంపోందించడం,సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం, సమగ్ర పంటల యాజమాన్యం, ప్రాసెసింగ్ విలువ జోడింపు మొదలైన పద్ధతులు అవలంబించడం వలన రైతుల యొక్క నికర ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు కాసిం, సుభాని రైతులు పాల్గొన్నారు.



## కీర్తి మెడికల్ స్టోర్స్‌ను ప్రారంభిన

# ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 19**

గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు సమీపంలో నరవ గ్రామానికి చెందిన ఈదుల రాజీవ్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన "కీర్తి మెడికల్ స్టోర్స్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.. ఈ సందర్భంగా మెడికల్ స్టోర్స్ ను పరిశీలించి మంచి లాభాలతో, ప్రజల మన్ననలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 19**

మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ పి కొండలరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె నుండి భట్టిప్రోలు వరకు ఉన్న విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

### 70 బాటిళ్లు, ఒక బైక్ స్వాధీనం




**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 19**

అక్రమ మద్యం తరలిసున్న వ్యక్తిని అరెస్టు చేసిన మద్యం బాటిళ్లు, బైక్ ను స్వాధీనం చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల లోనికి వెళితే మండల కేంద్రమైన గుడ్లూరుకు చెందిన ఓ వ్యక్తి తెట్టు వైపు నుండి మద్యం బాటిళ్లను తీసుకువస్తున్నట్లు పోలీసులకు గుర్తు తెలియని వ్యక్తులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే సోదాలు నిర్వహించి తెట్టు, పొట్లూరు మద్యం సీసాలతో వెళుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతనివద్ద ఉన్న 70 అక్రమ మద్యం బాటిళ్లను, అతని ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగినదని పోలీసులు తెలిపారు. అక్రమ మద్యం విక్రయించినా, గొలుసు దుకాణాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని పోలీసులు తెలియజేశారు.

## పూర్వవిధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 19:**

బెస్తవారిపేట మండలం పిట్టికాయగుల్ల జిల్లా పరిషత్ పాఠశాల నందు పూర్వ విద్యార్థుల గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 1998 టె సంవత్సరములు పదో తరగతి చదివిన బ్యాచ్ పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం ఏడు టేబుల్స్ పూర్వ విద్యార్థుల గుర్తుగా బహుకరించటం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులను పూలమాల శాలువులతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు 54 మంది వారి కుటుంబ సభ్యులతో పాల్గొని పాఠశాల అనుభూతులను తీపి జ్ఞాపకాలనుఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ మరుపురోజుగా ఘనంగా జరుపుకున్నారు.అనంతరం గురువుల తోపూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు తో సంతోషంగావిందు చేయడం జరిగింది.



# వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్‌ను అందించాలి

### బేస్తవారిపేట లో సబ్ స్టేషన్‌లో అదనంగా 5 ఎంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

### జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యనారాయణ

**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 19**

బేస్తవారిపేట లోని విద్యుత్ సబ్ స్టేషన్ ను సోమవారం ఒంగోలు విద్యుత్ అధికారి ఎస్ ఈ కే వి జి సత్యనారాయణ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బేస్తవారిపేట పట్టణంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని సమాచారం ఇవ్వడంతో ఆయన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల ఏ ఈ లను తదితర లైన్మెన్ లను సమావేశపరిచి ఎక్కడైనా విద్యుత్తు అంతరాయం కలుగుతున్నట్లయితే వెంటనే చర్యలు చేపట్టాలని అంతరాయము కలిగిన ట్రాన్స్ఫారం లైనును ఎల్ సి తీసుకొని పని చేయాలి కానీ టౌన్ మొత్తము ఎల్ సి తీసుకోవడం వలన పట్టణంలోని ప్రజలకు అంతరాయం కలుగుతుంది కనుక ప్రజలకు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ బోర్లకు సకలమైన పద్ధతిలో విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా కొత్త కనెక్షన్లకు వెంటనే అనుమతులు జారీ చేసి విద్యుత్ సరఫరా చేయవలెనని తెలిపారు. విద్యుత్ అంతరాయమునకు గల కారణాలు తెలుసుకొని ఇప్పుడు



ఉండబడిన 5 ఎం వి ఏ ట్రాన్స్ఫారం నకు బదులు మరొక 5 ఎం వి ఏ అదనముగా ఏర్పాటు చేస్తామని ఈ అదనపు ట్రాన్స్ఫారం అమర్చడం ద్వారా విద్యుత్ అంతరాయం కలగకుండా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ఫారంల దగ్గర ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించి విద్యుత్ ట్రాన్స్ఫారంలకు అంతరాయం కలగకుండా చూడాలని మరియు విద్యుత్ స్తంభాలు తీగల సమీపంలోని చెట్లను తొలగించాలని ఆదేశించారు. బేస్తవారిపేట



విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేసే ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు మరియు చుట్టూ ప్రక్కల కంచె ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశానికి ఇన్చార్జి ఏ డి ఎ సియా నాయక్ కంభం ఏ.ఈ నరసయ్య అర్ధవీడు ఏ ఈ నారాయణరెడ్డి బేస్తవారిపేట ఇన్చార్జి ఏ ఈ సన్యాసిరావు మరియు షిఫ్ట్ ఆపరేటర్లు సతీష్, కిషోర్, రవి, లైన్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు లైన్మెన్లు రాజగోపాల్ వెంకటేశ్వర్లు రమేష్ బాబు అశోకు మరియు సచివాలయ జే ఎల్ ఎమ్ లు నవీన్, రవి,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించిన జి. విజయకుమార్ నాయుడు




**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు 19**

శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగ కాలనీలోని ఎస్ ఎస్ బి మున్సిపల్ హైస్కూల్ ను పద్నాలుగున ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సందర్శించటం జరిగింది. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ 10 వ తరగతి నందు రాష్ట్రంలోని అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులు మా హైస్కూల్ నందు ఉన్నారని చెప్పడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతి అందించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా సోమవారం నాడు ఎమ్మెల్యే అదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ నాయుడు చేతుల మీదుగా లక్ష్మీ ప్రియ కు 20000/- రూపాయలు నవ్య కు 10000/- రూపాయలు. జస్మికకు10000/- రూపాయలు చేతన్ సాయి 10000/- రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు జి విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో గత పాలకులు విద్యను నిర్వీర్యం చేశారని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే విద్యశాఖమంత్రి లోకేష్ బాబు నేతృత్వంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగింది. గతంలో దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మన ప్రాంత పిల్లలు బాగా చదువుకోవాలనే తలంపుతో ఉన్నత విద్యాసంస్థలైనటువంటి ఐఐటి ,ఐజర్ మరియు శ్రీకాళహస్తి పట్టణం నందు స్కిట్ ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకురావడం జరిగింది. తద్వారా ఎంతో మంది విద్యార్థులు విద్యనభ్యసించి ఇతర దేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలియజేయడం జరిగింది. అలాగే వారి కుమారుడైనటువంటి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా విద్యపై మక్కువతో శ్రీకాళహస్తి పట్టణంలో ఒక్కరు కూడా నిరక్షరాస్యులుగా ఉండకూడదని చదువుకొని మంచి మార్పులు తెచ్చిన ప్రతి ఒక్కరిని బహుమతులతో ప్రోత్సహిస్తూ అలాగే ఒక నెలలోనే బీసీ హాస్టల్స్,మున్సిపల్ స్కూల్స్ నందు మౌలిక సదుపాయాలు కల్పించిన శాసనసభ్యులు అని కొనియాడారు. అలాగే భవిష్యత్తులో కూడా మీకు ఏ అవసరం ఉన్నా వాటిని పరిష్కరిస్తామని శాసన సభ్యులు చెప్పారని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాబయ్య, హైస్కూలు ప్రిన్సిపాల్ బృందా మేడం , ఉపాధ్యాయులు, హైస్కూల్ విద్యా కమిటీ వైస్ చైర్మన్ సుధారాణి,యూనిట్ ఇంచార్జ్ నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం,నింద్ర సుధాకర్ మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మహిళా డాక్టర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

*మహిళా డాక్టర్లకి భద్రతను కల్పించాలి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య*





**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 19**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తా ట్రైనీ మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారం అత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి నిందితులని అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల తోటి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ నాయకులు సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితుల్ని అరెస్టు చేయకుండా పశ్చిమ బెంగాల్ లాస్ట్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళనకు దిగటం సరైన పద్ధతి కాదని వెంటనే అత్యాచారం చేసిన నిందితుల్ని హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపించి నిందితులను అరెస్టు చేయాలని అదేవిధంగా దేశంలో ఉన్న మహిళ డాక్టర్లకి భద్రతను కల్పించాలని. అలాగే బాలికలపై మహిళలపై రోజురోజుకి అత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయని దీనిపై కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి అత్యాచార ఘటనలను జరక్కుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ ఎం శ్రావణ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆర్ జె సి పాల్. డివైఎఫ్ఐ మండల నాయకులు షేక్ పీరా సాహెబ్. కే వెంకట్రావు. గోపి. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మేధస్సుకి వీ.వీ.ఎం.ఓ. పరీక్ష

**వేటపాలెం, ఆగస్టు 19, పెన్ పవర్**

కేంద్ర ప్రభుత్వ సంస్థలై న జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ, విజ్ఞాన భారతి సంస్థల ఆధ్వర్యంలో, నిర్వహి స్తున్న జాతీయ స్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణా పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్(వీ.వీ.ఎం) 2024-2025 బ్రోచర్ ని, వేటపా లెం మండలం, కొత్త పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జోనల్ కో- ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మా శ్రీనివాసరావు, కౌశల్ కో- ఆర్డినే టర్ పి.పూర్ణ చంద్ర రావు తదిత రులు ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా భాను చంద్ర మూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు వా రి ఇంటి నుండే, ఆన్లైన్ విధానం లో (ఆండ్రాయిడ్ /ల్యాప్ టాప్/ కంప్యూటర్ ద్వారా, ఇంటి వద్ద నుండీ లేదా పాఠశాల నుండే వ్రాయ వచ్చున్నారు. 6 నుండి 11వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులు అందరూ వ్రాయవచ్చని, పరీక్షా మాధ్య మం ఇంగ్లీష్, తెలుగు,హిందీ ఇతర భారతీయ భాషల్లో ఉం టుందన్నారు. సిలబస్ గా విద్యార్థులు, వారి తరగతుల గణితం, సైన్స్, వీ.వీ.ఎం. వారు నిర్దేశించిన స్టడీ మెటీరియల్ ఆధారంగా, ఈ పరీక్ష రాయవ చ్చున్నారు. పరీక్ష తేదీలు అక్టో బర్ 23 లేదా 27 వ తేదీల్లో (ఏదో ఒక రోజు మాత్రమే) ఉం టుందన్నారు. ఆ తేదీలలో ఉదయం 10నుండి సాయంత్రం 6గంటల సమయంలో,90 నిమి షాలుమాత్రమేరాయాలన్నారు. ప్రతి విద్యార్థి పరీక్షకు ఒక సారి మాత్రమే లాగిన్ అగుటకు అవ కాశం ఉంటుందన్నారు.

**విజేతలకు పురస్కారాలు...:** విజేతలకు ఇచ్చే పురస్కారా లు పాఠశాల/జిల్లా/రాష్ట్ర/జాతీయ స్థాయిలలో ఉంటా యని తెలిపారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, జోనల్ స్థాయి లో ప్రతిభ కనబరిచిన వారికి, భారత దేశపు పరిశోధ నా సంస్థలైన ఇస్రో,డీ




ఆర్ డీ వో. మొదలైన సంస్థలలో 1-3 వారాల ప్రత్యేక శిక్షణా కార్యక్ర మం, సృజన్ పేరు తో ఇవ్వబ డుతుందన్నారు.

**భాస్కర స్కాలర్షిప్ ప్రోగ్రామ్...:** జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతి భ కనబరిచిన వారికి(హిమాల యన్స్),నెలకు 2వేల రూపాయ ల ఉపకారవేతనం, సంవత్సరం పాటు ఇవ్వబడుతుందన్నారు.

**రిజిస్ట్రేషన్ ఆఖరు తేదీ...:** పరీక్ష రుసుము,రు.200/-లు రిజిస్ట్రేషన్ ఆఖరు తేదీ 15 సెప్టెంబర్,2024 గా గుర్తుంచు కోవాలన్నారు. రిజిస్ట్రేషన్, ఇత ర వివరాలకు వీవీఎం డాట్ ఓ.ఆర్.జీ.ఇన్ వెబ్ సైట్ నుండీ పొందవచ్చు లేదా వీవీఎమ్ జోనల్ కో- అర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి ని సంప్ర దించవచ్చని తెలిపారు. కార్య క్రమం లో సికిందర్ మీర్జాన్, ఎ.వి సుబ్బారావు, రమణి తదితరులు పాల్గొన్నారు.

# చుండి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 19**

చుండి గ్రామంలో మరమ్మత్తులకు గురైనా వీధిలైట్లను రిపేర్ చేయడంతో పాటు కొత్త లైట్లు వేసినట్లు సర్పంచ్ ఇరపని సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వీధిలైట్లు మరమ్మత్తులకు గురై ప్రజలు రాత్రివేళల్లో ఇబ్బంది పడుతున్నట్లు పలువురు తమ దృష్టికి తీసుకుని వచ్చారని తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకోని ప్రధాన రహదారి వెంబడి , పలు వీధుల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అంతే కాకుండా పంచాయతీ పరిధిలోని కాకర్ల పాలెం గ్రామంలో కూడా వేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామంలో ప్రజల సమస్యలను గుర్తించి సకాలంలో వీది లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనిల్ ఉన్నారు.

## మంత్రి గొట్టిపాటి చొరవ... క్యాన్సర్ పేషంట్ వైద్యానికి 15 లక్షల చెక్కు అందజేత



**పెన్ పవర్,ఆగష్టు 19, అద్దంకి**

బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న రామాంజనేయులు అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 15 లక్షల రూపాయిల చెక్కును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అందించారు . నియోజకవర్గంలోని బొమ్మనంపాడు కు చెందిన రామాంజనేయులు ఈ ఏడాది జనవరిలో క్యాన్సర్ బారిన పడ్డారు. సుమారు ఆరు నెలలు పాటు నిర్వరామంగా చికిత్స జరిగింది. అయితే అనంతరం వైద్య ఖర్చులకు సరిపడా డబ్బులు లేకపోవడంతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను ఆశ్రయించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చులకు సాయం అందించాలని కోరారు. రామాంజనేయులు ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సీఎంఆర్ఎఫ్ కు అప్లై చేయాలని సూచించారు. ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద 15 లక్షల రూపాయల చెక్కును సోమవారం కుటుంబ సభ్యులకు సచివాలయంలోని తన ఛాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ.... చంద్రబాబు నాయుడు గారి ఆద్వర్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అండగా ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వీలైనంత ఎక్కువ మొత్తాన్ని వైద్య సేవలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలు పొందే వారికి ప్రభుత్వం రూ.25 లక్షల వరకూ చెల్లిస్తుందని మంత్రి వివరించారు. ఒక కుటుంబం ఏడాదిలో రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యాన్ని పొందవచ్చని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.